క్లుప్తంగా

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



సిరికొండ: జిల్లాకేంద్రంలోని డీఈవో కార్యాలయంలో మంగళవారం 'ప్లాస్టిక్ వాడకాలను నిషేదిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం' అనే వాల్‌పోస్టర్లను డీఈవో దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ యూనిట్ విద్యార్థులు పోస్టర్లను రూపొందించగా, వారు డీఈవో చేత ఆవిష్కరింపచేశారు. డీఈవో మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ప్రాజెక్టుకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు దామోదర్, కృతిక, అద్వైత్‌రెడ్డిలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయుడు సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గయాత్ర రథం వితరణ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామానికి రామాలయ కమిటీ చైర్మన్ బచ్చు పురుషోత్తంగుప్తా మంగళవారం తన తండ్రి బచ్చు గంగారం, తమ్ముడు శ్రీనివాస్‌ల స్మారకార్థం స్వర్గయాత్ర రథంను, దళిత సోదరులకు 20 డప్పులను వితరణ చేశారు. వీడీసీ సభ్యులు నరేష్, మాజీ సర్పంచ్‌లు రవి, రాజేశ్వర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్, కుందేళ్ల శ్రీనివాస్, రాజేందర్, సురేందర్, భూపాల్, నాగరాజు, విజయ్‌గుప్తా గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఫ్లెక్సీ'లపై విచారణ జరపాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలో మున్సిపల్ ఉద్యోగ సంఘం పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై విచారణ జరిపించాలని బీఎల్పీ(బహుజన లెఫ్ట్ పార్టీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మందమకరందుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ భవనాల ట్యాక్స్ వసూలు చేసే ఓ ఉద్యోగి , ఉద్యోగుల సంఘం పేరుతో వివిధ వ్యాపార సంస్థల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి, నగరంలో సుమారు 150 ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారన్నారు. దీనిపై విచారణ చేసి, సొమ్మును రికవరీ చేయాలని విన్నవించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దండి వెంకట్, జిల్లా కన్వీనర్ కాంబ్లే మధు, నగర అధ్యక్షుడు అజయ్, ఉపాధ్యక్షుడు సహదేవ్, కార్యదర్శి రాజు, అర్బన్ ఇన్‌చార్జి సబ్బని లత ఉన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి



ఖలీల్‌వాడి: అర్బన్ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ నిజామాబాద్ అర్బన్ కన్వీనర్ అంబిక సత్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. త్వరలో పూర్తిస్థాయి అనుబంధ సంఘ కమిటీలు వేస్తామని అన్నారు. నాయకులు బండారి కల్లేడ గంగాధర్, నర్సింలు, ఎండీ రాఫిక్‌ఖాన్, లవంగ రాజు, గాంగొనే రాజేశ్వర్, లక్ష్మీ యాదవ్, నవాటే నర్సయ్య, రమేష్ గౌడ్, వెంకటేష్, సర్ఫారజ్, గంగ సాగర్, శ్రావణ్, చెరుకు గంగాధర్, జాఫర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



వినోద్‌కుమార్

సుభాష్‌నగర్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బూరుగుల వినోద్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు కె నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య ఆదేశానుసారం వినోద్‌కుమార్‌ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ .. జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీల హక్కుల కోసం, వారికి దక్కాల్సిన వాటా కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం రాకేశ్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీని వితరణ చేశారు. అనంతరం దాత కళ్లెం లింగారెడ్డిని ఉపాధ్యాయులు సన్మానించారు.

అక్రమ నిర్మాణాల జోరు

- నిజామాబాద్ నగరంలో మున్సిపల్ అనుమతి లేకుండానే..
- పట్టించుకోని అధికారులు



రోడ్డుపై వేసిన ఇసుక డంపులు



అరుధంతినగర్‌లో చేపట్టిన నిర్మాణం

నిజామాబాద్‌నాగారం: నగరంలో మున్సిపల్ అనుమతి లేకుండానే నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. సంబంధిత స్థల యజమానులు సెట్‌బ్యాక్ కనీస నిబంధనలు పాటించకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో మున్సిపాలిటీకి వచ్చే ఆదాయానికి గండి పడుతున్నా, పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నగరంలోని దుబ్బ ప్రాంతంలో అరుంధతీ నగర్‌లో జరుగుతున్న నిర్మాణంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతంలోగల అరుంధతీనగర్ బుద్దవిహార్ ఎదుట సుమారు 50ఏళ్ల నుంచే ప్రభుత్వ భూమి ఉంది. సదరు భూమి విలువ ప్రస్తుతం మార్కెట్‌లో గజం రూ. 20వేల నుంచి రూ. 25వేల వరకు ఉంటుందని అంచనా. సుమారు 400గజాల భూమి ఉండగా, ఇట్టి భూమిలో గతంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని కొందరు చెబుతుండగా, మరికొందరు ఓ సంఘానికి సంబంధించిన భూమిగా పేర్కొంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇట్టి భూమిలో పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోయాయి. దీంతో సదరు భూమిని ఎవరూ పట్టించుకోలేదు. ఏళ్ల తరబడిగా అలాగే ఉండిపోయింది.

భూమి పత్రాలు లేకున్నా !..

ఈ స్థలానికి డిమాండ్ ఉండడంతో ఓ రాజకీయ పార్టీకి చెందిన నేత కన్నేసినట్లు తెలిసింది. ఎలాగైనా ఇట్టి భూమిని సొంతం చేసుకోవాలని అన్నిరకాల ప్రయత్నాలు చేశారని, అమాయకులను సైతం బెదిరించినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. భూమికి సంబంధించిన పత్రాలు సక్రమంగా లేకున్నా, సృష్టించి మరీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ స్థలంలో నిర్మాణం చేపట్టడంతో మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ సామగ్రిని సైతం రోడ్డు మీదే వేస్తున్నారు. కంకర, ఇసుక, సలక వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఓ మాజీ ప్రజాప్రతినిధి దగ్గరుండి మరీ నిర్మాణం చేయించడంతో ఫిర్యాదులు చేయడానికి భయపడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. గతంలో అధికార పార్టీకి చెందిన నేత కావడంతో స్థానికులు మౌనంగా ఉంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నగరంలో అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విచారణ జరిపిస్తాం..

నగరంలో ఎవరైనా సరే ఇళ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ఇలా ఏ నిర్మాణమైనా సరే ఖచ్చితంగా మున్సిపల్ అనుమతి తీసుకోవాల్సిందే. ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తే శాఖాపరంగా చర్యలు ఉంటాయి. అరుధంతి నగర్‌లో నిర్మాణం గురించి అనుమతి ఏ విధంగా ఉందో విచారణ చేస్తాం.

– అనుపమ, టీపీఎస్, నిజామాబాద్

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. అర్చకులు శ్రీ ఏలేటి పశుపతి శర్మ ఆధ్వర్యంలో కల్యాణం, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల లింగం, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ 2 వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రామకృష్ణ సేవా సమితి, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, సమితి కార్యాలయం విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 12న యువజన దినోత్సవం నాడు శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరం వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహించబోయే ఉపన్యాస పోటీల్లోనూ విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గును పరిశీలిస్తున్న నిర్వాహకులు

రెంజల్(బోధన్): మండలంలోని రెంజల్, కల్యాపూర్ గ్రామాల్లో మంగళవారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి నిర్వహిస్తున్న అయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు కాశం నిరంజన, మర్ల రమేశ్‌కుమార్ పోటీలను ఏర్పాటు చేయగా యువతులు, మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు అయేషాఫాతీమా ట్రస్ట్ అధ్యక్షురాలు బహుమతులను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, రఫీక్, ఆసాని అనీల్, అగ్గు నారాయణ, సాయాగౌడ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి సూచించారు. పెర్కిట్‌లో మంగళవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2047 సంవత్సరం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ సంకల్పం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల వరకు చేర్చడంలో జిల్లా ఎంపీ ధర్మపురి అర్వింద్ పాత్ర అభినందనీయమన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. నాయకులు పాలెపు రాజు, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పులి యుగందర్, దుగ్గి విజయ్, సాయినాథ్‌రెడ్డి, భారత్ గ్యాస్ మేనేజర్ సుమన్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సంజీవ్, ఏఈవో నరేష్, వైద్యురాలు మానస, ఐసీడీఎస్ అధికారిణి జ్యోతి, వెటర్నరీ డాక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

బాల్కొండ: మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం సర్వే నంబరు 1333లో 0.20 గుంటల భూమిని అధికారులు కేటాయించారు. ఈసందర్భంగా మంగళవారం సదరు స్థలాన్ని తహసీల్దార్ శ్రీధర్, అగ్నిమాపక సిబ్బంది సందర్శించారు. కలెక్టర ఆదేశానుసారం స్థలాన్ని కేటాయించినట్లు అధికారులు తెలిపారు. డీటీ వినోద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ హరిచంద్ తెలిపారు. దేగాం సబ్‌స్టేషన్‌లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే కార్యక్రమంలో ఆర్మూర్, ఆలూర్ మండలాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఆధ్యాత్మికం

అయోధ్య అక్షింతల పంపిణీ



సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలను మంగళవారం హిందూ సంఘాల ప్రతినిధులు, రామభక్తులు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలతో పాటు రామాలయ చిత్రపటం, ఆలయ విశేషాలతో కూడిన కరపత్రాలను అందచేశారు.

శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే



సుభాష్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆయన సతీమణి మణిమాలతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, మొక్కు తీర్చుకున్నానని తెలిపారు. నగర ప్రజలందరూ స్వామి వారి కృపతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వేడుకున్నానని పేర్కొన్నారు.

చక్రంగుడిలో అధ్యయనోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని బ్రహ్మపురి చక్రంగుడిలో మంగళవారం అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వేద పండితులు ద్రవిడ ప్రబంధ పారాయణం చేశారు. రెండురోజుల పాటు కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో ఆలయ అర్చకులు కందల్లై అగ్రివాచార్య, అమిత్‌కుమార్ ఆచార్య, కృష్ణమాచార్య, శ్రీధర ఆచార్య, వేణుగోపాలచార్య, శ్రీధర్‌ఆచార్య, అజిత్‌కుమార్ ఆచార్య పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి

రుద్రూర్: పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఇవ్వాలని కోటగిరి ఎంపీటీసీ, డీసీసీ కార్యదర్శి కొట్టం మనోహర్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యలను తెలుసుకున్నారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రావ్, మాజీ ఎంపీపీ గంగాధర్‌రావ్ దేశాయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షాహీద్ ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రుద్రూర్: సైబర్ నేరగాళ్లు ప్రజలను పలు రకాలుగా మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ అంజాద్ సూచించారు. రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామంలో మంగళవారం సైబర్ నేరాలపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అమాయకులను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని, అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దన్నారు. చిన్న పిల్లలకు ఫోన్‌లు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలని సూచించారు. కానిస్టేబుల్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల మధ్య సోదరభావం



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

తెయూ(డిచ్‌పల్లి): క్రీడాపోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సోదరభావం పెంపొందుతుందని తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యువజన క్రీడోత్సవాలు నిర్వహించగా, మంగళవారం ముగిశాయి. చివరి రోజు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు. ఏబీవీపీ ప్రతినిధులు శివ, నాగరాజు, సాయికుమార్, అమృత్‌చారి, హరికృష్ణ, రుషి, చందు, నరేష్, ప్రమోద్, సింహాద్రి, నరసింహ, సాయికృష్ణ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

నిజామాబాద్ నాగారం: పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలంతా సమాయత్తం కావాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా బీఎస్పీ పార్టీ సమీక్ష సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ కాంగ్రెస్ పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు పంచడంతో పార్టీ పరాజయం పాలైందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీల వారిగా పార్టీ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పుప్పాల లింబాద్రి, ఈశ్వర్ జిల్లా అధ్యక్షుడు పొండు జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, నియోజకవర్గాల అధ్యక్షులు నాయకులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా నమోదు చేయాలి



అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీవో ఇక్బాల్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీవో ఇక్బాల్ సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. మండల పరిషత్ కార్యాలయంలో 15 కంప్యూటర్లు ఏర్పాటుచేసి ఆపరేటర్లను నియమించుకుని ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారు. దరఖాస్తుల అప్‌లోడ్ ప్రక్రియను ఎంపీఓ ఇక్బాల్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు 5240 దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని పేర్కొన్నారు. ఒక్కో ఆపరేటర్ 60 నుంచి 70 వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారన్నారు. గడువులోగా అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

మహిళల హక్కులను కాపాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఇందల్వాయి: మహిళలు, బాలికల హక్కులను కాపాడాలని జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ వేంకటేశ్వర్లు, జిల్లా మహిళ సాధికారత సమన్వయకర్త స్వప్న పేర్కొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం 'బేటి బచావో– బేటీ పడావో' కార్యక్రమంపై అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, వీవో అధ్యక్షులకు వారు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 'బేటీ బచావో– బేటి పడావో' కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, మహిళల హక్కులు కాపాడుతూ, గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు నిరోధించాలని అన్నారు. ఆడపిల్లలు స్వేచ్ఛగా చదువుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బుజ్జీ, పోషన్ అభియాన్ అధికారి రాంబాబు, పీహెచ్‌సీ మేరీ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	24	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	18	30
జిర్నికాయ	30	70	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	60	90	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	210	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,700	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	58,738		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	డెవిల్(తెలుగు) 10.45, 4.35 హాయ్ నాన్న(తెలుగు) 1.35 సలార్(తెలుగు) 7.20, 10.40
స్క్రీన్-3	సలార్(తెలుగు) 1.25, 4.35 డెవిల్(తెలుగు) 7.45, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు)11.00,2.35,6.10, 9.45
స్క్రీన్-2	సలార్(హిందీ) 11.05, 6.40, 10.15 యానిమల్(హిందీ) 2.40
స్క్రీన్-3	డంకీ(హిందీ) 12.40, 7.15 హాయ్ నాన్న(తెలుగు) 4.00, 10.35
స్క్రీన్-4	డెవిల్(తెలుగు) 12.50, 10.10
దేవి	డెవిల్(తెలుగు)
నటరాజ్	సలార్(హిందీ)
లలితామహల్	హాయ్ నాన్న(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)